**కథ**

శంకర్రా[వు] డబ్బై రెండు గంటల ముప్పై నిమిషాలు క్యాంపుకెళ్ళొచ్చి బయట వరండాలో ఉన్న గచ్చులోని కుళాయి నీటితో కాళ్లు ముఖం చకచకా కడుక్కొని, టవల్‌తో ముఖం కాళ్లు తుడుచుకుని, అరుగుమీద కూర్చొని, ''కామా...కామా...'' అని పిలిచాడు.

# ఏం జరిగిందో ఏమో!

లోపల్నుండి బదుల్లేదు.

''కామా...కామా...'' ఓ మోస్తరుగా అరిచాడు.

లోపల వంటగదిలో పప్పుకు తిరగబోత [పె]డుతున్న కామాక్షికి నూనె చిటపటమంటుంటే [బ]య[ట]్నుండి పిలిచిన భర్త పిలుపు వినపడలేదు [కా]నీ, రెండోసారి పిలిచిన ఓ మోస్తరు అరుపు మా[త్రం] చెవిలో పడింది.

గరిటె చేత్తోనే పట్టుకుని రయ్యిన బయటికొచ్చి, భర్తను చూసి, ''అరె...ఎప్పుడొచ్చారు'' అని చాలాబాగా ఆశ్చర్యపోయి, ''నన్ను కామా.. కామా..అని పిలవొద్దని మీకు నూటొక్కసారి చెప్పాను. కానీ మీరు [పి]లుస్తూనే ఉన్నారు. మీరలా పిలవటం విని ఎ[వరై]నా నన్ను గురించి డబుల్‌మీనింగ్‌లో ఏదేదో ఊ[హిం]చుకుంటే ఎలా? కామా అని పిలవటం కంటే ఫుల్ స్టాప్ అని పిలిస్తే చాలా బావుంటుంది...'' [అ]ంది కసిగా.

శంకర్రావు కామాక్షి గడ్డం పట్టుకుని '[ఏ]దో ప్రేమతో అలా పిలుస్తున్నానులేరా. నువ్వేం ...కం తిదిగా కోప్పడతావ్'' అన్నాడు వినయంగా.

కామాక్షి శాంతపడి, ''ఊ కోపం కొం... క్కిపోయింది. ఎందుకు పిలిచారో చెప్పండి. మళ్లీ పప్పు మాడి రుచి తగ్గినా, ఎక్కినా నూ... క్క పేర్లు పెడతారు. చెప్పండి'' అంది గద్దించిన[ట్టు].

''నేను క్యాంపుకెళ్లకముందు మాలతికి పెళ్లి సంబంధం వచ్చింది కదా. ఆ సంబంధ[ం ఏ]మయింది. వాళ్ల నాన్న రంగారావు ఒప్పుకున[్నా]డా! అసలే పిసినారి. కట్నం వద్ద తేడా వచ్చి సంబంధం కాస్తా తెగి తునాతునకలైపోయిందా?'' ఆ[స]క్తిగా అడిగాడు శంకర్రావు.

''ఆ పిసినారి ఓ పట్టాన ఒప్పుకుని ఛ...డా! మీరూహించినట్లే కట్నం వద్ద గీసి గీసి [బే]రం చేశాడు. ఆ సంబంధం కాస్తా దీపావళి టపా[కా]లా ఢాం అని పేలిపోయింది. మరి ఈరోజా ...వుతుందో ఏమో!''

''ప్చ్. ఆ పిల్లకు ఎప్పుడు పెళ్లవుత[ుం]దో ఏమో!'' దిగాలుపడ్డాడు. మళ్లీ గప్పున [ఏ]దో గుర్తొచ్చి ''అది సరే. రాజేశ్వర్రావు కొ[డు]కు రమేష్ ఇంటర్వ్యూకు వెళ్లాడు కదా. అతనికేమైనా ఉద్యోగం వచ్చిందా?'' అడిగాడు.

''ఏంది వచ్చేది, ఇంటర్వ్యూలో ఆఫీసరు యాభైవేలు లంచమడిగాడు. అంతివ్వలేను. పెళ్లి కావాల్సినవాడిని. ఇరవై వేలిస్తానని రమేష్ బేరం చేశాడు. ఆఫీసర్ షాకై, అరె నీకింకా పెళ్లికాలేదా? నిన్ను చూసి నీ వయసు అంచనా వేసుకుని పెళ్లయి వుంటుందని లంచం తగ్గించి చెప్పాను. వజ్రం లాంటి ఉద్యోగానికి యాభై వేలడిగితే ఇరవై వేలిస్తానంటావేంటి? నీకీ ఉద్యోగం వస్తే మినిమమ్ రెండు లకారాలైనా కట్నం వస్తుంది. లక్ష ఇస్తే నీకు ఉద్యోగం. ఇవ్వకపోతే నిరుద్యోగం తేల్చుకో అన్నాడా ఆఫీసర్'' చెప్పింది కామాక్షి.

''ఆ తర్వాతేం జరిగింది'' ఆశ్చర్యంగా అడిగాడు.

''మూడు రోజులపాటు జరిగినది. ఈరోజు చూస్తే తెలుస్తుంది. ఆ తర్వాతేం జరుగుతుందో!'' అని చెప్పి, ''ఆఫీసు పనిమీద క్యాంపు కెళ్లొచ్చినా, పర్సనల్ పనిమీద ఊర్లకెళ్ళొచ్చినా ముందు ఆ దిక్కుమాలిన టీవీ సీరియల్స్‌ను గురించి, అదేమయింది, ఇదేమయింది అని అడుగుతారు కాని, ఇంట్లో పెళ్లాముంది, పిల్లలున్నారు, బావున్నావా అని గాని, పిల్లలెలా ఉన్నారనిగాని ఒక్కసారి కాకపోయినా ఒక్కసారన్నా అడిగారా?'' అంది భర్త బుగ్గను గరిటెతో ఒత్తి.

శంకర్రావు భళ్లున నవ్వి, ''మీకేం లక్షణంగా ఉంటారు. మూడ్నాలుగు రోజులకు నువ్వేం ముసల్దానివి కావు. పిల్లలకేం మీసాలు రావు. అదే టీవీ సీరియల్స్ అయితే రోజురోజుకూ చిత్ర విచిత్ర మలుపులు తిరుగుతూ ఇంట్రెస్టుగా ఉంటాయి'' మహా ఆనందపడిపోతూ అన్నాడు.

ముక్కులకేదో వాసన రావటంతో వంట మాడిపోతోందని గ్రహించిన కామాక్షి ఒక్కక్షణం ఆలస్యం చేయకుండా ఠక్కున వంటరూమ్‌లోకెళ్లింది.

★ ★ ★

శంకర్రావుకు పిచ్చిగా నచ్చిన సీరియల్స్ రెండే రెండు, ఒకటి 'దూరతీరాలు', రెండు 'కనపడని కన్నీళ్లు'. వీటిలో మరింత పిచ్చి వెర్రిగా నచ్చేసిన సీరియల్ 'దూరతీరాలు'.

చాలా ఆసక్తికరమైన సన్నివేశాలతో సాగుతోందా సీరియల్. అందులో హీరోయిన్ మాలతిపై ప్రతీకారం తీర్చుకోటానికై ఇన్‌స్పెక్టర్ కాళి ఆమె మీద తప్పుడు కేసుపెట్టి జైల్లో పడేస్తాడు. మాలతిని విడిపించటానికి ఎవరెంతగా ప్రయత్నించినా వీలు కాలేదు.

రోజులు గడుస్తున్నాయి.

ఆరోజు మంగళవారం రాత్రి గం.9.30 నిమిషాలు. టీవీ ముందు కూర్చొని, సుధ ఛానెల్లో వస్తున్న 'దూరతీరాలు' సీరియల్ చూస్తున్నాడు శంకర్రావు.

ఆరోజు ఎపిసోడ్‌లో మాలతిని కోర్టుకు తీసుకు వస్తున్నారు. కాళి కోర్టు మెట్లమీద నిలబడి నా తడాఖా చూశావా అన్నట్లు ముఖం పెట్టి, మాలతి వైపే చూస్తున్నాడు. మాలతి కోపంగా కాళి వద్దకు వెళ్లి, దాచిన కత్తిని బయటకు తీసి, కస్సుస్సుస్సక్ అని అతన్ని పొడుస్తుంది. రక్తం చిక్‌మని చిమ్మి మాలతి ముఖంపై పడింది. అలా రక్తం ఆమె ముఖమ్మీద పడగానే '1561 ఎపిసోడ్ రేపు చూడండి' అని అక్షరాలు స్క్రీన్‌మీద పడ్డాయి.

చూస్తున్న శంకర్రావు జుట్టు విదిలించుకుని ''ఛ..ఈ టీవీ వాళ్లెప్పుడూ ఇంతే, మాంఛి సీన్లో సీన్లు కట్‌చేసి పారేసి రేపు చూడండి అంటారు'' అని గొణుక్కుని ''లాయర్లు, పోలీసులు, పబ్లిక్కు చూస్తుండగా మాలతి కాళిని పొడిచింది. కాళి బ్రతుకుతాడో, ఛస్తాడో, ఛస్తే ఏ శిక్ష వేస్తారో, బ్రతికితే ఏ శిక్ష వేస్తారో...సీరియల్ ఎలా సాగుతుందో ఏమో! ఇంకో ఎపిసోడ్ చూడాలంటే ఇరవై మూడు గంటలా ముప్పై నిమిషాలు ఎదురుచూడాలి. వామ్మో! అని మంచమ్మీద పడి కళ్ళు మూసుకున్నాడు. టైం పదిన్నర, పదకొండు. ఊహు..నిద్ర రావటం లేదు. కాళి బ్రతికితే మళ్లీ మాలతి మీద పగ పడతాడు. అప్పుడు మాలతి డబుల్ కష్టాలు పడాల్సివస్తుంది. ఇవే ఇవే థాట్స్ సీరియల్‌గా వస్తున్నాయి. ఎలాగో అతికష్టమ్మీద రెండయ్యేసరికి నిద్రపట్టింది.

తెల్లవారింది.

ఆఫీసుకు వెళ్లేటప్పుడు, వర్క్‌లో ఉన్నప్పుడు...సీరియల్‌కు సంబంధించిన డౌట్సే. ఏమవుతుందో! ఏం జరుగుతుందో!!



బుధవారం రాత్రి తొమ్మిది గంటల ముప్పై నిమిషాలు. టీవీని ఆసక్తిగా, ఉద్వేగంగా చూస్తు న్నాడు శంకర్రావ్.

'దూరతీరాలు' 1561వ ఎపిసోడ్ అని స్క్రీన్ మీద ప గానే శ్వాస బిగపట్టి టీవీ చూడ్డంల్ నిమగ్నమయ్యాడు.

ఇంతలో హఠాత్తుగా గాఢాంధకా మయింది. శంకర్రావు కరెంటు సంబంధించిన వారందిరినీ తి కుంటూ, బయటికొచ్చి రోడ్డున ెళుతున్న రావ్‌ను పిలిచి, ''ఏమైంది కరెంటు యింది'' అడిగాడు కోపాన్ని అణుచుకుంటూ.

''గాలి బలంగా వీస్తోంది కదా. నికి వర్షం కూడా తోడవుతోంది. చెట్లు విరిగి తీ మీద పడి ప్రమాదాలుజరుగు తాయని ముందుగానే కరెంట్ పీకేశారు'' చెబుతూనే వెళ్లిపో యాడు రావ్.

''ఛ..ఈ పల్లెలే ఇంత'' అని బలంగా నేలను తన్నాడు శంక ర్రావ్.

★ ★ ★

ఆరోజు గురువారం. ఆఫీసులో కూర్చున్నాడు కాని తన తలకాయలోని బుర్రకాయ తనధీనంలో లేదు. మాలతి కోపంతో కాళిని పొడిచింది. వాడు చచ్చాడాలేదా?

చస్తే...డౌట్లతో తల హీటెక్కిపోతోంది శంక ర్రావ్‌కు.

అటెండర్ చలపతిని పిలిచి 'దూరతీరాలు' సీరి యల్ ఏమైనా చూస్తున్నావా అనడిగితే, అలాంటి వ్యసనాలు నాకేం లేవుసార్ అని తిన్నగా చెప్పే శాడు.

కొలీగ్ మురళినడిగితే, ''భగవంతుని దయ వలన నాకలాంటి అలవాట్లు ఏవీ అబ్బలేదండి. వారానికోసారి ఎంచక్కా ఫ్యామిలీతో కలిసి సిని మాకెళతాను'' అన్నాడు.

ఇంకో ఇద్దరు ముగ్గుర్నడిగితే, ఆ సమయంలో ఇంకో ఛానెల్ చూస్తున్నామనీ, ఊర్లోలేమని కార

**శిలివేరి సూర్యచంద్ర**

# (న)వ్వగలగడం కూడా ఒక కళే

కొంతమందిని చూస్తుంటే అసలు వీళ్లకి నవ్వడం వచ్చా అన్న అనుమానం కలుగుతుంది. కొంప లంటుకు పోతున్నంత సీరియస్ ముఖాలతో దర్శనమిస్తారు మరికొందరు. నిజానికి నవ్వుతూ వుండడం కూడా ఒక కళే. ఎన్ని బాధలున్నా అవి మనసులోనే దాచుకుని సౌమ్యంగా, చిరునవ్వుతో వికసించిన ముఖాన్ని చూస్తుంటే ఎవరికైనా ముచ్చటేస్తుంది. బ్రతుకు బరువును తేలికపరచేది చిరునవ్వే! కష్టాలనీ దుఃఖాలనీ కాస్తయినా మరపించి, మనసును ఆహ్లాదపరచేదీ చిరునవ్వే!

ఆవలింత లాగే నవ్వుకూడా ఒకరినుంచి మరొకరికి వ్యాపిస్తుంది "నవ్వేవాడితో లోకం అంతా నవ్వుతుంది. ఏడిస్తే నీ ఒక్కడివే ఏడుస్తావ్" అన్నాడు ఎల్లా వీలర్ విల్కాక్స్.

"జీవితం సార్థకం చేసుకుని అత్యధిక వ్యయప్రయాసలతో అధిక లాభాన్ని చేకూర్చేది అతి సుకుమారమైన చిరునవ్వు" అన్నాడు విలె బుల్ నేసివిట్. మనిషి నవ్వకుండా బ్రతలేడు. నవ్వు వల్ల కలిగే లాభాలు అనంతకోటి. ఓర్పు, సహనం, కఠినత్వం, రాక్షసత్వం లాంటివన్నీ మనిషి నవ్వడాన్ని బట్టి ఆ లక్షణాలని ఇట్టే పట్టి ఇచ్చేస్తాయి.

చిరునవ్వు మోము అయస్కాంతంలా ఆకర్షిస్తుంది. వారిపట్ల పవిత్రమైన స్నేహభావం కలుగుతుంది. కోపంతో రుసరుసలాడుతూ ముఖం కందగడ్డలా ఎర్రబడిపోయినప్పుడు నవ్వగలరా? కోపాన్ని అదుపుచేసే శక్తి ఒక్క చిరునవ్వుకు మాత్రమే వుంది. పెదవులపై చిరునవ్వులు చిందులాడుతుంటే కోపాలు, తాపాలు చల్లారిపోతాయి. మీరు హాయిగా నవ్వుముఖంతో వుంటే మిమ్మల్ని చూసి అందరూ ఆనందిస్తారు. మీ ముఖం అప్పుడు మరింత ఆకర్షణీయంగా వుంటుంది. చిరునవ్వు ముఖానికి సొగసులు అద్దుతుంది. నవ్వు ముఖానికి సౌందర్య వర్ధకం అన్నమాట. నవ్వుతున్నప్పుడు కళ్ళు తేజోవంతంగా వికసిస్తాయి. అదే నవ్వులో వుండే రహస్యం, మహాత్యం కూడా! కాబట్టి అన్ని మరచిపోయి హాయిగా నవ్వండి. మీ పక్కవారినీ నవ్వించండి. అదే జీవితానికి సార్థకత!

– జి.ఎస్

ణాలు చెప్పారు.

నీరు కారిపోయాడు శంకర్రావు.

ఎలా? ఎలా? నిన్న జరిగిన ఎపిసోడ్‌కు సంబంధించిన స్టోరీ తెలుసుకోవటం ఎలా? ఎవర్నడిగినా అలాంటి అలవాటు లేదు, ఇంకో ఛానెల్లో ఉన్నాను అని సమాధానం చెబుతారు. దూరతీరాలు సీరయల్‌ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే ధ వన్నర వెధవను నేనేనా! ఛ...

టెన్షన్ పడుతున్నాడు. తలపగిలిపోతోంది. బయటికెళ్లి సిగరెట్ ఊది మళ్ళీ ఆఫీసులోకొచ్చాడు. అప్పుడొచ్చిందో ఆలోచన. అదే...బాస్ భజగోవిందానికి టీవీ సీరియల్సంటే యమపిచ్చి. ఆయన కూడా నాలా దూరతీరాలు సీరియల్ రెగ్యులర్ ప్రేక్షకుడేమో! అడిగి చూస్తేపోలా.

అడిగితే కసురుకుంటాడేమోనని అనుమానమొచ్చింది. కసురుకుంటే కసురుకోనీ. పెళ్ళాం సణుగుడు, బాస్ కసురుడూ మామూలేగా ప్రతి మనిషికీ అనుకుని మెల్లగా బాస్ గదిలోకి వెళ్లాడు శంకర్రావ్.

బాస్ శంకర్రావ్‌ను చూసి, "ఏమోయ్! వ శెలవు కావాలా! కుదర్దు, నీకు శెలవివ్వటం కు ర్దంటే కుదర్దంతే..." అన్నాడు.

"అది కాద్సార్" శంకర్రావు విషయం చెప్పబోతుంటే బాస్ అడ్డు పడి, "వద్దు, నువ్వేం చెప్పొద్దు. కుంటి సాకులు, గూని కారణాలు చెప్పి శెలవు కొట్టెయ్యాలని ప్రయత్నించకు..." వాగుతున్నాడు బాస్.

"సా...ర్‌ర్‌ర్" గట్టిగా అరిచాడు శంకర్రావ్.

బాస్ ఉలిక్కిపడి, "ఎందుకోయ్, అంతగట్టిగా అరిచావ్?" అడిగాడు.

శంకర్రావ్ దీనాతిదీనంగా ముఖం పెట్టి, "నేను శెలవు కోసం రాలేదు సార్. సీరియల్ స్టోరీ కోసం వచ్చాను" అన్నాడు.

బాస్ ఒక్కక్షణం షాకై "నేను రైటర్ని కాను. నీవు ప్రొడ్యూసరివి కాదు. నాదగ్గర ఆఫీసు పేపర్లు తప్ప, సీరియల్ స్టోరీ ఎందుకుంటుందోయ్?" అడిగాడు.

"అది కాద్సార్. సుధ ఛానెల్లో వస్తున్న దూరతీరాలు సీరియల్‌ను మీరు చూస్తుంటారా?" టెన్షన్ పడుతూ అడిగాడు.

"రెగ్యులర్‌గా చూస్తుంటాను. నీకేమైనా డౌటా?"

శంకర్రావ్ టెన్షన్ కొంచెం తగ్గించుకుని, "సార్! మాలతి, కాళిని కత్తితో పొడిచింది గదా! కాళి చచ్చాడా? బ్రతికాడా? మాలతిని పోలీసులేం చేశారు..." డౌట్లన్నీ అడిగేశాడు.

బాస్ నవ్వి, "నువ్వు నిన్న చూడలేదా?" అడిగాడు.

"చూడకనే సార్ ఈ టెన్షనంతా. మాదసలే పల్లెటూరు. గాలి, వాన వస్తుంటే కరెంటును కోసి పారేశారు. ఇంకెలా చూడను?" పది తులాల బంగారం పోగొట్టుకున్నవాడిలా బాధపడి, "ఆ సీరియల్‌లో నిన్న ఏం జరిగిందో చెప్పండి సార్" ప్రాధేయపడ్డాడు.

భజగోవిందం కుర్చీలోంచి లేచి నడుస్తూ, "ఆ సీరియల్ ఏ మలుపు తిరుగుతుందో, ఏం జరుగుతుందో అని సస్పెన్సుతో, ఉత్కంఠతో నేను ఒక్క రోజు చచ్చాను. నీవు రెండురోజులు చచ్చావ్" అన్నాడు.

"సార్! ఏం జరిగిందో చెప్పండి. లేకుంటే నేను టెన్షన్‌లో చచ్చేట్టున్నాను."

"టీవీ వాళ్లున్నది మనల్ని చంపటానికే గదయ్యా!"

"అనవసర సోదితో నా సహనాన్ని పరీక్షించకండి. సీరియల్ ఏమయిందో చెప్పండి. ప్లీజ్" వేడుకున్నాడు.

"సీరియల్లో ఏం జరగింది నా శార్ధం. 'నేను మాలతి మీద తప్పుడు కేసు పెట్టి ఆమెను జైలు పాలుచేశాను గదా! మాలతి ఇప్పటికిప్పుడు ఇలాగే డైరెక్టుగా వచ్చి నన్ను పొడుస్తుందేమో!' అని ఇన్‌స్పెక్టర్ కాళి కోర్టు మెట్లమీద పట్టపగలు ఊహించుకుంటాడు. మాలతి కాళిని పొడవటం కలన్నమాట. తరువాత కోర్టులో మాలతిని హాజరు పరుస్తారు. తరువాత దిక్కుమాలిన సీన్లు ఈరోజొంటాయన్నమాట."

గాలి తీసిన బెలూన్‌లా తుస్సుమంది మనసు. "ఏం జరుగుతుందో, కథ ఏ మలుపు తిరుగుతుందో అని ఏవేవో ఊహించుకున్నాను. దిక్కుమాలిన సస్పెన్సుతో టీవీ వాళ్లు, రైటర్సు ప్రేక్షకులని చంపుతున్నారు" అని కసిగా తిట్టుకున్నాడు. ★

